# దివ్యాంగులు బీఆర్ఎస్ వైపే..

- వీరిని ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమే..
- దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు
- ఉచితంగా ఉపకరణాల అందజేత
- బీఆర్ఎస్‌కు ప్రజల బ్రహ్మరథం
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- దివ్యాంగులకు దిక్సూచీ సీఎం కేసీఆర్
- రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 30 : ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, దివ్యాంగులందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని వరంగల్ పశ్చిమ నియోజక వర్గం అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల సంఘం నాయకుడు లింగుదారి రాజేశ్వర్‌రావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి దివ్యాంగ పింఛన్ లబ్ధిదారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులు అనేక కష్టాలు పడ్డారన్నారు. వారికి ఇచ్చే పింఛన్‌తో పాటు, ఇతర సమస్యల సాధన కోసం అప్పటి ఎమ్మెల్యేగా తాను కాళోజీ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలు చేసినా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలిచారన్నారు. మన సున్న మహారాజు కేసీఆర్ ముందుగా పింఛన్‌ను ఒకేసారి రూ. 2వేలకు పెంచారన్నారు. ఆ తర్వాత మళ్లీ రూ.3వేలకు పెంచి, మొన్న రూ. 4016 చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని తెలిపారు. అంతేకాకుడా దివ్యాంగులకు గృహలక్ష్మి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అందరి ఆశీర్వాదంతో నాలుగు సార్లు గెలిచానని, ఇప్పుడు కూడా మీరంతా ఆశీర్వదించి గెలిపిస్తారనే నమ్మకంతో కేసీఆర్ బీఫామ్ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. దేశ ప్రజలందరూ కేసీఆర్ వైపు, తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశానికి ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

**దివ్యాంగులకు దిక్సూచి కేసీఆర్**

రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు దిక్సూచి సీఎం కేసీఆర్ అని దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పింఛన్లు పెంచడమే కాకుండా డబుల్ బెడ్‌రూమ్, గృహలక్ష్మి, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. తొమ్మిదేళ్లలో దివ్యాంగుల పింఛన్లకు దాదాపు రూ.10,300 కోట్లు కేటాయించారని తెలిపారు. గతంలో దివ్యాంగులకు 30 శాతం సబ్సిడీపై ఉపకరణాలు అందజేస్తే తెలంగాణ ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందజేస్తోందన్నారు. అలాగే, వివాహ ప్రోత్సాహక బహుమతిని కూడా రూ.1.25లక్షల నుంచి రూ.2.25లక్షలకు పెంచినట్లు తెలిపారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ఎస్ పార్టీకి అందరూ అండగా ఉండి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరంపలువురు దివ్యాంగులకు దాస్యం వినయ్ భాస్కర్ భోజనం వడ్డించి, వారితో కూర్చుని భోజనం చేశారు. కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ ఇన్‌చార్జి మర్రి యాదవరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు విజయలక్ష్మి, మానస, వేముల శ్రీనివాస్, సోదా కిరణ్, వికలాంగుల విభాగం నాయకులు నడిపల్లి శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, నలబోల సతీశ్, రాంప్రసాద్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధి

- ఇక్కడి పథకాలు దేశంలో మరెక్కడా లేవు
- కాంగ్రెస్ నాయకుల మాటలకు మోసపోవద్దు
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న కడియం శ్రీహరి

ధర్మసాగర్, అక్టోబర్ 30 : దేశం మొత్తంగా ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ఒక్క తెలంగాణలోనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం నర్సింగరావుపల్లె, ఎలుకుర్తి, శాయిపేట గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయనకు డప్పు చప్పుళ్లతో, కోలాట నృత్యాలతో స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ సకాలంలో తెలంగాణ ఇచ్చి ఉంటే చాలా మంది ప్రాణాలు పోకుండా ఉండేవన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తున్నారన్నారు. అలాగే, పెట్టుబడి సాయం అందజేస్తున్నారన్నారు. రైతు బీమా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకరించకపోయినా ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల రూ.4016, 2016 పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. ఇలా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికల ప్రచారం కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రాంతా ల్లో అమలు చేయని పథకాలు ఇక్కడ ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్టం సాధించిన తర్వాత కేసీఆర్ పాలనలో ఎక్కడా కరంటు కోసం, విత్తనాల కోసం, ఎరువుల కోసం రైతులు ధర్నాలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో రైతులకు ఐదు గంటలు కరంటు ఇస్తున్నామని స్వయంగా ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం వెల్లడించారని గుర్తు చేశారు. అలాంటి పార్టీ అధికారంలోనికి వస్తే తెలంగాణలో రైతులకు కరెంటు కష్టాలు మళ్లీ వస్తాయని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తొమ్మిదేళ్లు వెనక్కి వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రజలందరు గ్రహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మూడో సారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోనికి వస్తే రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.16వేలు, ఇండ్ల నిర్మాణం కోసం రూ.3లక్షలు, పింఛన్లు ఐదేళ్లలో రూ.5016, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు నెల రూ.3వేలు, కేసీఆర్ ఆరోగ్య బీమా పథకం ద్వారా రూ.5లక్షల బీమా, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15లక్షలు, దళిత బంధు పథకంలో రూ.10లక్షలు రూ.400లకే గ్యాస్ ఇలా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. తనను మీ ఎమ్మెల్యేగా గెలిపించి, నిండు మనస్సుతో ఆశీర్వాదించాలని కోరారు. గ్రామాల్లో ప్రగతిలో ఉన్న పనులు సమస్యలను పరిష్కరించి, ఇంకా అభివృద్ధి పనులను చేయిస్తానన్నారు. సమావేశంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ముదిరాజ్, జడ్పీటీసీ డా. పిట్టల శ్రీలత, సర్పంచ్‌లు మదాసి అరుణ, మామిడి రవీందర్ యాదవ్, శోభ, వైస్ ఎంపీపీ రవీందర్, వైస్ చైర్మన్ యాదకుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్, మండల రైతు కోఆర్డినేటర్ కరుణాకర్, నాయకులు రంగారావు, చాడ నర్సింహారెడ్డి, తోట నాగరాజు, రాంరెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాజం, శేఖర్, యాదగిరి, రాజు, మధుకర్, కుమార్, రమేశ్, మహిళలు పాల్గొన్నారు.

**బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**

మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ కునూర్ రాజు, 2వ వార్డు సభ్యుడు ఎరుగొండ సాంబరాజు, చల్లా రాజిరెడ్డి, కొట్టె సురేశ్‌తో పాటుగా పలువురు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాడ కుమార్, ప్రభుదాస్, ప్రదీప్, వాసు, మల్లేశం, యాదగిరి, రాజయ్య యాదవ్, లాల్, రవీందర్, మాజీ ఎంపీపీ రఘు పాల్గొన్నారు.



గీసుగొండ మండలానికి చెందిన వారికి కండువా కప్పుతున్న చల్లా ధర్మారెడ్డి

## అందరి సంక్షేమం కేసీఆర్ లక్ష్యం

- నయవంచనకు కేరాఫ్ కాంగ్రెస్
- ఆ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దు
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- పలు పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు

పరకాల, అక్టోబర్ 30 : నయవంచనకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నిమ్మితే నట్టేట ముంచుతాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని గీసుకొండ మండలం దస్రూ తండా, నందనాయక్ తండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులతోపాటు, ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల తెలంగాణ ప్రజలు ఎన్నో కష్టాలు పడిందన్నారు. మతం పేరుతో బీజేపీ రాజకీయం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అందరి సంక్షమమే కేసీఆర్ లక్ష్యమన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేస్తలేరో ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి కావాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలన్నారు. కాగా, పార్టీలో చేరిన వారిలో ఆత్మకూరు మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ జానీ, బలభద్ర నవీన్, ఆరెల్లి నాగరాజు, గీసుకొండ మండలానికి చెందిన బాదావత్ గణేశ్, బాదావత్ బాలు, బానోత్ వెంకన్న, భూక్యా బాలు, హాలావత్ రాజు, హాలావత్ వీరన్న, హాలావత్ రమేశ్, నరేందర్, సునీల్, విజయ్, హేమంత్, పూర్ణచందర్, అఖిల్, గణేశ్, వెంకన్న, రమేశ్, సంతోష్, రాజు, ఓంకార్, నర్సింహ ఉన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నయీంనగర్ : కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- పర్వతగిరిలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం

పర్వతగిరి, అక్టోబర్ 30 : గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ట్రైనర్ సత్యప్రకాశ్‌తో కలిసి గ్రామాల్లో పోలింగ్ బూత్ స్థాయిలో 100 ఓట్ల ఇన్‌చార్జులు, గ్రామాల పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం నల్లేరుపై నడకేనన్నారు. ఎన్నికల ప్రచార శైలి, అనుసరించాల్సిన పద్ధతులపై చర్చించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ వెళ్లి వివరించాలన్నారు. గ్రామాలు, తండాలలో జరిగిన అభివృద్ధిని చూసి, ప్రజలు ఎన్నికల్లో బీర్ఎస్‌ను గెలిపించడం ఖాయమన్నారు. పథకాలను అమలు చేసిన తీరును ప్రజలకు వివరించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సింగ్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతంగౌడ్, నాయకులు మేడిశెట్టి రాములు, పంతులు, చింతపట్ల సోమేశ్వర్‌రావు, సర్వర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల వడ్లకొండలో లింగాల సాంబయ్య, వల్లందాసు బాలమ్మ మృతి చెందగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే అరూరి రమేశ్ పరామర్శించారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

నయీంనగర్ : గ్రేటర్ 2వ డివిజన్ గుండ్ల సింగారం బీసీ కాలనీకి చెందిన సుమారు 50 మంది యువకులు బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తన నివాసంలో వారికి ఎమ్మెల్యే అరూరి రమేశ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గణిపాక విజయ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.